అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 195 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ సోమవారం 12 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# బండి నోట షాకింగ్ మాట.. కేటీఆర్‌ను రేవంత్ జైల్లో వేస్తాడట

**అక్షరవిజేత హైదరాబాద్ :** సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూ.. అందరినోట నానే బండి సంజయ్ ఈ మధ్యన తన తీరుకు కాస్తంత గ్యాప్ ఇచ్చినట్లుగా చెప్పాలి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా వ్యవహరిస్తున్న ఆయన..తాజాగా మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన నోట సంచలన వ్యాఖ్యలు వచ్చాయి. మాజీ మంత్రి కేటీఆర్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారని చెప్పటం.. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి నోటి నుంచి వచ్చిన ఈ మాట ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

బీఆర్ఎస్ కాలం చెల్లిన పార్టీ అని.. ఆ పార్టీ నాయకులతో చర్చలు జరపాల్సిన అవసరం తమకు లేదన్న బండి.. "తమ ఎమ్మెల్యేల్ని కాపాడుకోవటానికే ఇలాంటి విలీన ప్రచారం చేసుకుంటోంది. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలన్న ఆలోచన బీజేపీకి లేదు. కేటీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ జైల్లో వేస్తారనే నమ్మకం నాకుంది. కేటీఆర్ చేసిన అరాచకాలు.. అవినీతి అందరికీ తెలుసు. నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించి.. జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేరు. తమ్ముడి కోసమే రేవంత్ అమెరికాకు వెళ్లారనటం సరికాదు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలి. నిజాయితీగా పని చేసిన ఐఏఎస్ అధికారులకు నేటికీ పోస్టింగ్ ఇవ్వలేదు. గతంలో బీఆర్ఎస్ కు కొమ్ము కాసిన ఐఏఎస్ లకే మళ్లీ మంచి పోస్టింగులు ఇస్తున్నారు" అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేవారు.

అధికారంలోకి వచ్చిన అతి కొద్ది సమయంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించిన బండి సంజయ్.. ఇతర పార్టీలను చీల్చి లబ్ధి పొందాలన్న ఆలోచన తమకు లేదన్నారు. ప్రజలకు సీఎం రేవంత్ పై నమ్మకం పోయిన రోజు నుంచి కాంగ్రెస్ తో జరిగేది యుద్ధమేనన్న బండి.."రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్.. బీజేపీల మధ్యే ఉంటుంది" అని వ్యాఖ్యానించారు.

పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమేనన్న బండి సంజయ్.. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్.. మజ్లిస్ నేతలు చాలా చోట్ల కబ్జా చేశారన్నారు. అసదుద్దీన్ ఓవైసీ ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలన్నారు. ప్రైవేటు భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్ బోర్డులో ఉన్నాయన్నారు. వాటిని విచారణ చేస్తేచాలా వివరాలు వెలుగు చూస్తాయన్నారు. తాను అందరి మనిషినని.. కొందరు కాదనుకుంటే తాను మాత్రం ఏమి చేస్తానంటూ పార్టీలోని కొందరి తీరుపై పరోక్షంగా వ్యాఖ్యానించిన బండి మాటలు ఆసక్తికరంగా తజ మారాయి.



# రాష్ట్రానికి మరో రెండు రోజులు వర్ష సూచన..!

## ఏడు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ..!!



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణలో మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉపరితల ఆవర్తనం, బలమైన నైరుతి రుతుపవనాల కారణంగా రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిర్మల్, భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు కూడా వీచే అవకాశం ఉంది. ఈ మేరకు వర్షం కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వానలు కురిసే సమయంలో బయటకు వెళ్లకపోటమే ఉత్తమమని అధికారులు సూచించారు.

ఇక రాజధాని హైదరాబాద్ నగరం విషయానికొస్తే.. ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పారు. సాయంత్రం తర్వాత జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నగరంలో కొద్ది రోజులుగా సాయంత్రం, రాత్రి వేళల్లో వర్షాలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాల్లో జల్లులు పడుతున్నాయి. మధ్యాహ్నం కాస్త ఎండగా అనిపించినా.. సాయంత్రానికి వాతావరణం చల్లబడి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.

గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని కొమురంభీం, మహబూబాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, యాదాద్రి-భువనగిరి, మహబూబ్‌నగర్, మంచిర్యాల, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. కొమురంభీం జిల్లా తిర్యాలలో 5.65 సెం.మీ, మహబూబాబాద్ జిల్లా గార్లలో 5.47 సెం.మీ, జగిత్యాల జిల్లా పెగడపల్లిలో 4.95 సెం.మీ, సూర్యాపేట జిల్లా అనంతగిరిలో 4.26 సెం.మీ, పెద్దపల్లి జిల్లా ధర్మారంలో 4.58 సెం.మీ, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో 4.02 సెం.మీ, యాదాద్రి-భువనగిరి జిల్లా ఆత్మకూర్-ఎంలో 3.85 సెం.మీ, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో 3.67 సెం.మీ, మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 3.62 సెం.మీ, సిద్దిపేట జిల్లా నంగనూర్‌లో 3.42 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.

# చిగురుమామిడి లో సమరయోధులను శుద్ధి చేసిన బీజేపీ నాయకులు



**అక్షర విజేత: చిగురుమామిడి :** హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రము లో కార్యక్రమ కోఆర్డినేటర్లు కంది శంకర్, గందే చిరంజీవి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని శుభ్రం చేసి పూలమాలతో అలంకరణ చేశారు

ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ గొల్లపెల్లీ సదాచారి, గంద్రోత్ రామన్న ,బొల్లి రమేష్,దొంత కర్నకర్,ప్రశాంత్,కొత్త రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మాతాకీ జై

-13 నుండి 15 వరకు విజయవంతం చేయాలి

- బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం

-ఘర్ ఘర్ తిరంగాలో జాతీయ జెండా ఆవిష్కరణ





**అక్షర విజేత ,తాండూరు :** ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమగ్రతను పరిరక్షించుకుందామని వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ బిజెపి అధ్యక్షులు నాగారం మల్లేశం అన్నారు. తాండూరు పట్టణంలోని బీజేపీ బూత్ 151, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగారం నర్సింలు ఇంటిపైన ఆదివారం ఘర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడు తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమగ్రతను చాటుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ కోశాధికారి ప్రహ్లాద్ జాదవ్, కోడూరు సంతోష్ కుమార్, గౌడంపల్లి శేఖర్, ప్రభు, రమేష్, చిన్నారులు పాల్గొన్నారు.

# కొడారి రమేష్ యాదవ్ కు జర్నలిస్టుల ఆత్మీయ పరామర్శ



**-మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య మృతి తీరని లోటు**

**-మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్.**

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ ను జర్నలిస్టులు ఆదివారం ఆత్మీయంగా పరామర్శించారు. ఆయన తండ్రి ఇస్సిపేట గ్రామ మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య యాదవ్ శుక్రవారం రోజున మృతి చెందారు. కాగా టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ మండల అధ్యక్షుడు నిమ్మల భద్రయ్య, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ మండల ఉపాధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్, టిడబ్ల్యూజేఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మురారి మనోజ్ లు ఆదివారం రోజున కొడారి రమేష్ యాదవ్ ను ఆత్మీయంగా పరామర్శించారు. కొడారి కొంరయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం దుర్గం సురేష్ గౌడ్ మాట్లాడుతూ. కొడారి కొంరయ్య యాదవ్ మృతి ఇస్సిపేట గ్రామానికి తీరని లోటని, గ్రామ సర్పంచ్ గా ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. కొడారి కొంరయ్య యాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ






**అక్షర విజేత /ఏలూరు జిల్లా /బుట్టాయిగూడెం :** బుట్టాయిగూడెం మండలం లక్ష్మడుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ మడకం రామలక్ష్మి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గ్రామాలలో అక్కడక్కడ నీరు నిలిచిపోవడం జరిగిందని అందువల్ల దోమలు పెరిగి మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు విజృంభించే అవకాశం ఉంది అన్నారు. అందువల్ల గ్రామపంచాయతి పరిధిలో

ఉన్నటువంటి గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయించడం జరిగిందని గ్రామాలలో ఉన్న వీధులలో ముగ్గు బ్లీచింగ్ చల్లించడం, మలాథిన్ స్ప్రే చేయించడం, రహదారులలో నిలిచిన నీటిని బయటకు పంపడం, సురక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రపరచడం, డ్రైన్ లలో పూడిక తీయించడం మొదలైన అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. వీధి దీపాలను పునరుద్ధరిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. మరో రెండు మూడు రోజులలో పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని వీధి దీపాలు వెలిగేటట్లు చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బంది మరియు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# దర్గాను అభివృద్ధి చేయండి

**-ఎమ్మెల్యే కు ముస్లిం వెల్ఫేర్ వినతిపత్రం అందజేత.** **-దర్గా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే శంకర్ వెల్లడి.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** దర్గాకు కావాల్సిన నిధులు విడుదల చేసి,అభివృద్ధి చేయాలని కోరుతూ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్ కు సంతాపూర్ గ్రామానికి చెందిన ముస్లిం వెల్ఫేర్ జామా మస్జిద్ కమిటి సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,కేశంపేట మండలంలోని సంతాపూర్ గ్రామ సమీపములో ఉన్న బూగుడెం (బీబీగేడ) దర్గాను అన్ని రంగాలలో అబివృద్ధి చేయాలని కోరారు.సంతాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబరు160లో ఎ.1-05 గ.ల భూమిల ముస్లిం వెల్ఫేర్ కమిటి పేరిట,బూగూడెం (బీబీగూడ) పేరుతో ప్రసిద్ధిపొందిన దర్గా ఉన్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు.దర్గాకు గత మూడువందల సంవత్సరముల నుండి ఉత్సవాలు జరుగుతున్నట్టు తెలిపారు.అతి పురాతనమైనదనీ ఈ దర్గాకు ప్రతి సంవత్సరము మొహర్రం నెలలో,పీర్లపండుగ ముందు (ముస్లిం క్యాలెండర్ ప్రకారము 7,8,9 తేదిలలో) ఉర్సేషరీఫ్ ఉత్సవాలు (పీర్లపండుగ) 10వ తారీకున జరుపబడునని తెలిపారు.ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల సంతాపూర్, కొత్తపేట,చౌలపల్లి,అల్వాల్,కొనాయపల్లి,రాయిచెడ్,కేశంపేట గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని తెలిపారు.కాని ఇక్కడ ఏమాత్రము అభివృద్ధిలో లేదనీ ఇక్కడికి రావడానికి రొడ్లు లేవు,కరెంటు లేదు, నీటివసతి లేదు,భక్తులకు నివాస యోగ్యముగా లేదనీ, కేశంపేట మండల ములో దర్గా ఒక్కటి మాత్రమే ఉన్నదికాని ఏ మాత్రము అభివృద్ధిలో లేదనీ ఈ విషయముపై శ్రద్ధ వహించి బూగుడెం దర్గాను అన్నిరంగాలలో అభివృద్ధి చేయాలనీ కోరారు.ఎమ్మెల్యే శంకర్ స్పందిస్తూ తప్పకుండా దర్గా అభివృద్ధికి తనవంతు ప్రభుత్వ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలసిన వారిలో వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు జమీల్ అహ్మద్,ఉపాధ్యక్షులు రఫీఖ్ అహ్మద్, రజాక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు...

# వల్లకాటి రాజకుమారుకు మద్దతుగా చలో మహబూబాబాద్



**అక్షరవిజేత :నర్సింహులపేట :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుని ఎన్నికల ప్రచారంలో భాగంగా.. అధ్యక్షునిగా పోటీ చేస్తున్న వల్లకాటి రాజకుమార్ ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా మద్దతు తెలిపేందుకు నర్సింహులపేట మండలం కేంద్రం నుండి జిల్లా కార్యదర్శి కొండబత్తిని జగదీశ్వర్ ఆధ్వర్యంలోపద్మ శాలి సంఘం వారు గ్రామంలో ర్యాలీతీసి మద్దతుతెలు పుటకు మహబూబాబాదుకు వెళ్లారు ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బత్తుల రమేష్ కొండబత్తిని రమేష్ పెండం సూరయ్య వెన్నం వెంకన్న పెండం ఎల్లయ్య మేకల యాకయ్య మల్లయ్య జంజీరాల నర్సయ్య శ్రీను టైలర్ చిట్టిపోలు శ్రీకాంత్ పెండెం శ్రీను కోటరఘు పాములరాములు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో రైతు రచ్చబండ కార్యక్రమం





**అక్షర విజేత సంగారెడ్డి :** సదాశివపే మండలం పొట్టుపల్లి గ్రామాల్లో రైతు రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథి గజ్జల ప్రేమెందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర ప్రధనకార్యదర్శి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి , రాష్ట్ర నాయకులు దేశ్పండే జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదేలా మాణిక్ రావు, కిసాన్ మోర్చ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు జగన్ , పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంఘమేస్, చిన్న పట్టెల్ అసెంబ్లీ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్, పొట్టి పల్లి ఉప సర్పంచ్ సాగర్ సీనియర్ కార్య కర్తలు ముఖ్య కార్య కర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రజలకు అందుబాటులో నూతన జిల్లా పోలీస్ కార్యాలయం

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**అక్షర విజేత జగిత్యాల్ టౌన్ :** ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నిర్మించిన పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రజలకు నేటి నుంచి అందుబాటులో ఉంటూ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.



# శ్రీశైలమల్లన్నను దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తసంద్రం

**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైలంలో కొలువుతీరిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. శ్రావణ మాసం కావడంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శిస్తున్నారు.



వేకువజామున పాతాళగంగ లో పుణ్యా స్నానాలు ఆచరించి భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్ లలో బారులు తీరారు.స్వామివారి దర్శనానికి 5 గంటల వ్యవధి పడుతుంది కంపార్ట్మెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**-డా. జిల్లెల ఆదిత్య రెడ్డి రాష్ట్ర ఏఐపీసీ మెడికల్ కో ఆర్డినేటర్.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన కోల్ కతాలో జూనియర్ వైద్యురాలి హత్య. అత్యాచారం ని తీవ్రంగా ఖండించిన రాష్ట్ర ఏఐపీసీ మెడికల్ కో ఆర్డినేటర్ డా. జిల్లెల ఆదిత్య రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అరాచకాలు రోజురోజుకి మితిమీరి పోతున్నాయని పశ్చిమ బెంగాల్ కోల్ కతా ఆర్.జి. కార్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి దారుణ హత్య చేసారు.

ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్లకు, నర్సులకు తన మద్దతు తెలిపారు

# ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. మాదిగల మూడు శబ్దాల నిరీక్షణ ఫలించిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మాదిగ విద్యార్థుల పోరాటం మరువలేనిదన్నారు. ఈ వర్గీకరణతో మాదిగలకు విద్యా,ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మాదిగలందరూ ఐక్యమత్యంగా ఉండి జాతి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మాదిగ జాతి అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాదిగ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్.కు ధన్యవాదాలు తెలిపిన. కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి సదానందం యాదవ్.



**అక్షర విజేత మందమర్రి :** చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి సీనియర్ నాయకులు బండి సదానందం యాదవ్ అభినందనలు తెలిపారు గతంలో ఈ ప్రాంతంలో వర్షాకాలంలో కాలానికి నీరు వచ్చి చేరిందని వర్షం వాళ్ళ ప్రజలు ఇంటి నుండి బయటకు రాని పరిస్థితి ఏర్పడిందని నిత్యవసర సరుకులకు పాఠశాలకు వెళ్లాలన్న విద్యార్థులు ఇబ్బందులు పడేవారని రోడ్డు మార్గం బాగాలేక కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడ్డారని చివరికి ఈ విషయాన్ని స్థానికులు నాకు తెలపడంతో నేను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కు. తెలిపారని వెంటనే ఆగమైగల మీద ఎమ్మెల్యే . అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఈ రోడ్డును రిపేర్ చేయించాలని. మరమ్మతులు చేయించారని ఆయనకు రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు కాక కుటుంబం అంతా ప్రజల కోసం ప్రజల సమస్య పరిష్కారం కోసం తపిస్తారని ఆయన పేర్కొన్నారు వారు ఇలా సుఖ.సంతోషాలతో ఉండాలని ప్రజల దీవెనలు ఎప్పుడు వారికి ఉంటాయని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి దగ్గర కె సహాయ నిధి చెక్కులు

**-ప్రతి లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయని చెక్కు ఇంటికి చేరాలీ.**

**-రూ.1,078,3500 నిధులకు సంబంధించి 525 చెక్కులను లబ్ధిదారులకు అందజేత.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదివారం ఇంటి వద్దకు వెళ్లి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటికే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేస్తామని ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఇబ్బందులు ఎదుర్కొని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ రాజ్యంలో ఆర్థిక సహాయం అందుతుందని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అందించే ఈ సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను అందించాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ మేఘ రెడ్డి గారు సూచించారు వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలన్న కళ్యాణ లక్ష్మి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవాలన్న కమిషన్లు మాట్లాడుకునే వారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో లబ్ధిదారులకు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ప్రభుత్వమే ఇంటి వద్దకు చెక్కులను తీసుకువచ్చే అందజేస్తుందని ప్రజలు ఎవరు కూడా దళారుల మాటలు నమ్మే మోసపోకూడదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపి కిచ్చారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## నిజామాబాద్ జిల్లాలో న్యూరో సంబంధిత రోగులకు సువర్ణ అవకాశం



**-ఐఎంఏ అధ్యక్షులు బి.దామోదర్ రావు**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో న్యూరో ఫిజీషియన్ డాక్టర్ గోవీన్ మంద భవానీ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమని ఐఎంఏ అధ్యక్షులు బి.దామోదర్ రావు అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో శ్రీ భవానీ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించారు. ఈ ఆయన మాట్లాడుతూ నిజామాబాదులోని ప్రజలు ఏఐఐఎంఎస్ న్యూరో డాక్టర్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. నిజామాబాదులో అందరికీ అందుబాటులో ఈ హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషకరం అన్నారు. గ్రామీణ నేపథ్యం కలిగిన డాక్టర్ అయి ఉండి, హైదరాబాద్ లాంటి పట్టణాలలో హాస్పిటల్ పెట్టి నిర్వహించే నైపుణ్యం ఉన్నప్పటికీ జిల్లా ప్రజలకు సేవలు అందించాలని నిజామాబాదులో ఆసుపత్రిని నెలకొల్పడం జిల్లా ప్రజలకు సువర్ణ అవకాశమన్నారు. న్యూరో సంబంధిత రోగులు వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమా



నికి ఐఎంఏ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీశైలం, ఐఎంఏ కోశాదికారి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, తానా అధ్యక్షులు డాక్టర్ ఎస్.శివ ప్రసాద్ వేణు, గోపాల్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి . పుల్లారావు

**అక్షర విజేత నాదెండ్ల :** నాదెండ్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి. పుల్లారావు. చిలకలూరిపేట పట్టణంలో పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన బలరామిరెడ్డిని పల్నాడు సీసీఎస్ కు ఉన్నతాధికారులు బదిలీ చేశారు.



## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ

**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లి, రాజాపూర్, పుల్కల్, గుండెకల్లూర్ చిన్నదేవాడ, సీతారాం పల్లి, మాన్యపూర్, వాజిద్ నగర్,హస్గుల్ బిచ్కుంద గ్రామ పంచాయతీలలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2023-2024 ఏప్రిల్ నుండి మార్చ్ వరకు జరిగిన పని గురించి సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం వివిధ గ్రామపంచాయతీలో ప్రజల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభలో గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనుల గురించి ప్రస్తావించడం జరిగింది. బిచ్కుందలో మొత్తం 23 ఉపాధి హామీ పనులు జరిగాయి. ఇందులో చెరువు చుట్టూ కందకాలు తీయుట, కుంటల్లో మట్టి పూడికతీత, కాలువల్లో పూడికతీత, అవెన్యూ ప్లాంటేషన్ నర్సరీ, సంపదవనాలు మొదలగు పనులు ఉన్నాయి. వీటికి మొత్తం 11,51,955 రూపాయల ఖర్చు అయినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ తిరుపతి, బిచ్కుంద కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఎస్ఆర్పి



రంజిత్ కుమార్,డిఆర్పి శివకృష్ణ, టిఏ సంజయ్, టిఏ సాయిలు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కెల్ల విద్యాదానం గొప్పది

**-సామాజిక స్పృహతో విరాళం ఇచ్చి సౌకర్యాలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మించడం అభినందనీయమని**

**-రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజ నర్సింహ .**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గంలోని వనపర్తి రోడ్ మదనాపూర్ మార్కెట్ యార్డు నూతన పాలక వర్గానికి ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకారోత్సవంలో ఆదివారం మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . నూతన చైర్మన్ గా పల్లే పాగు ప్రశాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ కే.తిరుపతి రెడ్డి తో పాటు కమిటీ సభ్యుల చేత జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రూ. 2.18 కోట్ల వ్యయంతో నిర్మించిన కొన్నూర్ 33/11 కే.వి. సబ్ స్టేషన్ ను ప్రారంభోత్సవం చేశారు. అదే గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఆరోగ్య సబ్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేశారు. రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనంతో పాటు కార్పొరేట్ స్థాయిలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.

కొన్నూరు ఉన్నత, ప్రాథమిక పాఠశాల ను దాదాపు రూ. 1.5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ స్థాయిలో ఆధునికంగా నిర్మించగా మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఉన్నత పాఠశాలలకు రూ. 54.34 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు రూ. 8.77 లక్షలు మంజూరు చేయగా మిగిలిన మొత్తం స్థానిక ఎం.పి.టి.సి. శరత్ రెడ్డి విరాళంగా ఇచ్చారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు ప్రాథమిక పాటశాల, రెండు అంగన్వాడీ కేంద్రాలు ఒకే చోట నిర్వహించే విధంగా నిర్మాణం చేశారు.

కొన్నూర్ గ్రామంలో సకల సౌలతులతో కూడిన సరస్వతి ఆలయం ఏర్పడిందని పాఠశాలను అభివర్ణించారు.

విద్యార్థులతో ముచ్చటించారు. బన్నీ అనే విద్యార్థిని ను పెద్ద అయ్యాక ఎంచేయాలనుకున్నావు అని ప్రశ్నించారు. నేను ఏం.ఎల్. ఏ అవ్వాలని ఉంది అని అనటంతో మంత్రి ప్రశంసించారు. ఇంకో అమ్మాయి కలెక్టర్ కావాలని ఉందని, ఇంకొకరు ఎప్పి కావాలని ఉందని సమాధానం చెప్పడంతో కన్నూరు గ్రామ ప్రజలు ప్రజాసేవతో కుదుకున్నవారని ప్రశంసించారు.దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నిర్మాణానికి పెద్ద మనసుతో నిధులు విరాళం చేసిన శరత్ రెడ్డి, కొండా రెడ్డి లను అభినందించారు.రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల పాటు బదిలీ లు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డి. ఈ. ఒ గోవిందరాజులు, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, ఎంపీటీసీ శరత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ల వర్గీకరణ సాధించుకొని ఈ నెల 13 న హైదారాబాద్ కు వస్తున్న...

**- మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం తెలపడం కోసం ప్రతి మాదిగ బిడ్డ తరలి రావాలి.**

**- కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు.**

**అక్షర విజేత, శంకర్ పల్లి :** ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకొని ఢిల్లీ నుండి హైదరాబాద్ కు వస్తున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి పార్టీలకతీతంగా సంఘాలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాదుకు లక్షలాదిగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఆయనా మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు చేసిన పోరాటంలో సుప్రీంకోర్టు ద్వారా న్యాయం గెలిచి మాదిగలకు, ఉప కులాలకు రావలసిన న్యాయమైన రిజర్వేషన్ వాటా దక్కుతుందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన మాదిగ బిడ్డలకు మరియు ఎస్సీల వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా అలుపెరుగకుండా రాజీ పడకుండా మాదిగల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు ఈ విజయం అంకితం అని ఆయన అన్నారు. ఎస్సీల వర్గీకరణకు తమ సంపూర్ణ సహకారమందించిన ప్రధానమంత్రి మోడీ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీల వర్గీకరణను సుప్రీంకోర్టు ద్వారా సాధించుకొని లక్షలాదిమంది మాదిగలకు బంగారు భవిష్యత్తు అందించిన మాదిగ జాతి ఆత్మగౌరవపతాక మందా కృష్ణ మాదిగ ఈనెల 13న విజయంతో ఢిల్లీ నుండి హైదరాబాద్ కు వస్తున్న నేపథ్యంలో ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాద్ కు వచ్చి మంద కృష్ణ మాదిగ కి ఘనస్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు.



## చిలకలూరిపేట రూరల్ మండలం పరిధిలో నీ రౌడీషీటర్స్ కు మరియు సస్పెక్ట్ పర్సన్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించిన చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బ నాయుడు



**అక్షర విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బ నాయుడు మరియు ఎస్ఐ అనిల్ కుమార్ కలసి చిలకలూరిపేట రూరల్ మండలం పరిధిలోని రౌడీషీటర్స్ కు మరియు సస్పెక్ట్ పర్సన్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించి ఎలాంటి నేరాల కు పాల్పడవద్దని తెలియజేసినారు, ఒకవేళ అది మిరి ప్రవర్తించినచో పోలీసు వారు తీసుకుని చట్టపరమైన చర్యలకు బాధ్యత వహిస్తారని తెలియజేసారు...

## సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా గజ్జ పూజ కార్యక్రమం



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో గజ్జ పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో కూచిపూడి విద్యార్థులకు ఘనంగా పూజా కార్యక్రమం జరిగింది. గురువు డాక్టర్ ఎండి మోహినో దిన్. రామాలయం అర్చకులు అంబ ప్రసాద్ వారి చేతుల మీదుగా గజ్జ పూజ చేపట్టడం జరిగింది . ముందుగా నటరాజ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించుకొని పూజ కార్యక్రమం మొదలుపెట్టారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లల కు మనకున్న నైపుణ్యాన్ని సాంప్రదాయా కారంగా కూచిపూడి లో నేర్చుకునే వాళ్ళు ప్రతి ఒక్కరూ ప్రదర్శన చేసేటప్పుడు తప్పకుండా మువ్వలకు పూజ కార్యక్రమం చేసుకున్న తర్వాతనే మువ్వలను కాళ్లకు కట్టడం జరుగుతుంది.అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చేర్ పర్సన్,ఎర్రవెల్లి మెర్సీ రాణి, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నల్ల బెల్లం పట్టివేత




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో నిజామాబాద్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, నిజామాబాద్ రైల్వే పోలీసులు, నిజామాబాద్ ఎక్సైజ్ అధికారుల విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. ఆదివారం నిజామాబాద్ మీదుగా ముంబై వెళ్తున్న దేవగిరి ఎక్స్ప్రెస్ రైలులో సోదాలు నిర్వహించారు. ఒక రైల్వే భోగిలో 120 కిలోల నల్ల బెల్లం, 250 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. రెండు ముడి పదార్థాలతో నాటుసారా లేదా గుడుంబా తయారు చేస్తారని పోలీసులు తెలిపారు. ముడి సరుకును తరలిస్తున్న వారికోసం గాలించగా ఎవరు దొరకలేదని తెలిపారు. వరంగల్ నుంచి ముడి సరుకులు రవాణా చేస్తున్నారని అనుమానిస్తున్నారు. ఈ మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసినట్టు ఎస్. హెచ్.ఓ దిలీప్ తెలిపారు.

## ప్రగతిశీల మహిళా సంఘం నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** నిజామాబాద్ జిల్లా పిఓడబ్ల్యు 7వ మహాసభ ఆదివారం నగరంలోని ద్వారకనగర్ లోని ఇఫ్ట్ ?కార్యాలయంలో జరిగింది. జిల్లా మహాసభలో పీవోడబ్ల్యూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ తెలిపారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా ఆకుల అరుణ (నిజామాబాద్), ఉపాధ్యక్షులుగా లక్ష్మి(బాల్కొండ), అగ్గు సునీత (మోపాల్), జిల్లా ప్రధాన కార్యదర్శి భారతి (మెంట్రాజ్ పల్లి), సహాయ కార్యదర్శులు పుష్పలత (బోధన్), లాస్య (ఆర్మూర్), కోశాధికారి జి.సంజన(నిజామాబాద్), జిల్లా కార్యవర్గ సభ్యులుగా విజయలక్ష్మి(బోధన్), చిట్టెక్క (ఆర్మూర్), వి.పద్మ(దర్పల్లి), వేల్పూర్ లక్ష్మి(తాడెం), దేశెట్టి రాధ బొర్గం(పి), నీలం లక్ష్మి(నిజామాబాద్), మహ్మద్ (ఆర్మూర్), టి.లక్ష్మి (రాంపూర్), స్వప్న (నిజామాబాద్) లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో పలు తీర్మానాలు చేశారు.

## ప్రభుత్వ ఇంటర్ విద్యను బలహీనం చేస్తున్నారు

**-క్లాసులు లేక నష్టపోతున్న పేద విద్యార్థులు.**

**-మంత్రుల మాటలకు విలువలేదు.**

**-ఇంటర్ బోర్డు కమీషనర్ పట్టించుకోదు.**

**-అతిథులపై ఎందుకీ వివక్షా?15 రోజులైనా కంటిన్యూ చేయడం లేదు ?**

**-ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు.**

**-ఉద్యోగ భద్రత కల్పించాలంటున్న విద్యావంతులు**

**-ఇంటర్ బోర్డు అధికారుల తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా సర్వత్రా విమర్శలు.**





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** తెలంగాణలో ఇంటర్ బోర్డు కమీషనర్ పట్టించుకోకపోవడం వల్ల ఇంటర్ విద్యను బలహీనం చేస్తూన్నారని,దీనివల్ల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడుతున్నారు సామాజిక విద్యావెత్త,గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్..తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథ్యాపకులను కంటిన్యూయేషన్ కొనసాగించి,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.పాఠాలు బోధించాల్సిన లెక్చరర్స్ చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టు తిరుగుతూన్నా ఎమ్మెల్యేలు,మంత్రులు,ఇంటర్ బోర్డు కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేసి 15 రోజులు అవుతున్న అతిథులను కొనసాగించకుండ,ఇవాల రేపు అంటూ కాలం వెళ్ళదీస్తున్నారని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు యొక్క ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000/-జీతం అందించి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు..కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచినా,చక్కటి రిజల్ట్స్ ని తెప్పించిన, విద్యార్థులు తల్లిదండ్రుల మరియు అధికారం నుండి ప్రశంసలు పొందుతున్నామని గుర్తు చేశారు.జీతాలు సక్రమంగా సమయానికి రాకపోయినా నిజాయితీగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నా మన్నారు.అలాంటి గెస్టు లెక్చరర్స్ ని కోసాగిస్తూ,సుపర్ న్యూ మరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేత సదానంద గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## కులగణననైనా చేపట్టండి..లేకుంటే కుర్చీలైన దిగండి

**-బీసీలను విస్మరించిన బిజెపి**

**-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఇటు తెలంగాణలో, అటు దేశంలో సమగ్ర కులగణన చేపట్టి..బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచాలని, రిజర్వేషన్లను పెంచకుండా బీసీలను విస్మరిస్తే తగిన బుద్ధి చెప్తామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులాల లెక్కలు తేల్చాలని బీసీ సమాజమంతా కోరుకుంటుంటే..ఇవేమీ పట్టనట్లు ప్రభుత్వాలు, పాలకులు ఆలోచించడం ఏమిటని ఆయన మండిపడ్డారు. బీసీ కులాల లెక్కలన్నా తీయాలి..లేదా కుర్చీలన్నా ఖాళీ చేయండని మహేందర్ గౌడ్ అన్నారు. దేశవ్యాప్తంగా చేపట్టే జన గణనలో కులగణన చేపట్టాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను పెంచి, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, సామాజిక రిజర్వేషన్ల పరిమితిని పెంచాలన్నారు. బిజెపి ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా ఓబీసీలను విస్మరించినందుకే 400 సీట్లతో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వస్తామని చిలుక పలుకులు పలికిన బిజెపి 240తో సరిపెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. బీసీల కనీస డిమాండ్లు నెరవేర్చనందుకు, బీసీలపై అడుగడుగునా వివక్షత, అణచివేత ధోరణి చూపినందుకే సంపూర్ణ మెజార్టీతో ఉండాల్సిన బీజేపీ ప్రభుత్వం ఈరోజు సంకీర్ణంలోకి పడిపోయిందన్నారు. కులగణన ఎజెండాతో ఎన్నికలలోకి వెళ్లిన ఇండియా కూటమికి సర్వేలకు విరుద్ధంగా అనహ్య మద్దతు వచ్చిందంటే కులగణన చేస్తామని చెప్పినందుకే దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలు ఇండియా కూటమికి అండగా నిలిచారన్నారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోడీ బీసీలపై దృష్టి సారించాలని, ఎస్సీ వర్గీకరణ లాగే బీసీలకు కులగణన, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని కోరారు. బీసీల సమస్త డిమాండ్లను నెరవేర్చి ప్రధాని నరేంద్ర మోడీ బీసీ బిడ్డగా..బీసీల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేసి..కులగనణను చేపట్టి..42 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టిన తర్వాతనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని ఆయన కోరారు.

## మద్యాన్ని ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని గుర్తించి వారి కేసులు నమోదు చేయాలి

**-గ్రామాల్లో బెల్ట్ షాపుల నివారణకు చర్యలు చేపట్టాలి**

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు**



**అక్షర విజేత / పరకాల ప్రతినిధి :** హనుమకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రామాలలో బెల్ట్ షాపుల నివారణ కు పోలీసు మరియు ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.వైన్ షాప్ నిర్వాహకులు మద్యాన్ని ఎం ఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిని వెంటనే గుర్తించి,లైసెన్సు రద్దు చేసి,కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.నాటుసారాయికి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి సంబంధిత అధికారుల ముందే బైండోవర్లు చేయాలన్నారు.గ్రామాలలో బెల్ట్ షాపు నివారణ,నాటుసారాయి తయారు,రవాణా,సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి బెల్లం,మద్యం తెచ్చేవారిపై కఠినంగా వ్యవరించాలని ఆదేశించారు.గంజాయి,మత్తు పదార్థాలు, అక్రమంగా మద్యం సరఫరా చేసే వారిపై,వ్యాపారం చేసేవారి పై రహస్యంగా సమాచారం సేకరించి,పట్టుకుని కేసులు నమోదు చేయాలన్నారు

# కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు పరిపుష్టి

### -వైసీపీ పాలనలో పంచాయతీ పాలకవర్గాలను ఉత్సవిగ్రహాలుగా మార్చిన వైనం

### -ప్రసంశలకు కారణమౌతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిధుల పెంపు

### -జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి



**అక్షర విజేతచిలకలూరిపేట :** వైసీపీ పాలనలో ఐదేళ్లుగా నిర్వీర్యమైన గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి చేకూర్చి పూర్వవైభవం తెచ్చే దిశగా డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించటం హర్షనీయమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆశాఖపై సమీక్షలు నిర్వహిచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా . అనేక లోటుపాట్లను గుర్తించి, గ్రామ పంచాయతీల్లో ఏపని చేపట్టాలన్నా ఒక్క రూపాయి కూడా లేదన్న విషయాన్ని గుర్తించారని వెల్లడించారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వంలో మంజూరై పంచాయతీలకు దక్కని 15వ ఆర్థిక సంఘం నాల్గో క్వార్టర్ నిధులను వెనక్కి ఇచ్చారని తెలిపారు. దీని వల్ల గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణతోపాటు అత్యవసరమైన పనులు చేసే అవకాశం కలుగనుందన్నారు.

#### అందరిలో దేశభక్తి భావం పెంపొందేలా చర్యలు

అందరిలో దేశభక్తి పెంపొందించాలని, ప్రతి గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సెలబ్రేట్ చేయాలని పవన్ కళ్యాణ్ ఓ మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. . ఎన్నో ఏళ్లుగా గ్రామ పంచాయితీల్లో ఆగస్టు 15న వేడుకలకు ఇప్పటి వరకూ మైనర్ పంచాయతీలకు రూ. 100 లు, మేజర్ పంచాయతీలకు రూ. 250 లు ఇస్తున్నారని . అయితే ఈ నిధులను ఒకేసారి గణనీయంగా పెంచి,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఇప్పుడు ఆ మొత్తాలను రూ.10 వేలు, రూ.25 వేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ మొత్తంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు కూడా ఇదే విధంగా రూ.10 వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారని గుర్తు చేశారు. . పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 విశిష్టత, రాజ్యాంగ విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాస రచన, క్విజ్, డిబేట్ లాంటి పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి, జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారని వెల్లడించారు. ప్రజల కోణంలో ఆలోచిస్తూ నిర్ణయాలు తీసుకోవడం వల్లే ప్రభుత్వం ఏం చేసినా ప్రశంసలు అందుకుంటున్నారని పేర్కొన్నారు.

# బీజేపీ నర్వ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తీరంగా కార్యక్రమం

### -బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి.





**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ :** భారతీయ జనతా పార్టీ నర్వ మండల శాఖ ఆధ్వర్యంలో మక్తల్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి గారి సమక్షంలో జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా గారి ఆదేశానుసారం , ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి సూచనమేరకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవని పురస్కరించుకొని చేపట్టిన హర్-ఘర్-తిరంగా కార్యక్రమం లో బాగంగా 11-08-2024 రోజు స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచి పూల మాలలతో వారి విగ్రహాలను సన్మానించి వారు నాడు చేసిన పోరాటాల ఫలితంగా నేడు మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యని ఈరోజు మనం ఇంత ధైర్యంగా ఉండగలుగుతునాం అని తెలియపరుస్తూ అదేవిధంగా రిటైర్డు ఆర్మీ సైనికులకు వారి త్యాగాలకు గుర్తుగా పాతర్ చెడ్ గ్రామానికి చెందిన ఆర్మీ హన్మంతు, నర్వ గ్రామానికి చెందిన ఆర్మీ చెన్నప్ప, ఆరె రఘు శాలువాలు పూలమాలలతో సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో %రాజూ% మాజీ చైర్మన్ గవినోళ్ళ లక్ష్మారెడ్డి , నర్వ గ్రామ మాజీ సర్పంచ్ వేంకటేశ్వర్ రావు , బీజేపీ నర్వ మండల కన్వీనర్ కుర్వ సత్యం , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి , ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటన్న , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ , నరేందర్ , విజయ్ రాం, యాదవ రెడ్డి, ఆంజనేయులు , అశోక్ గౌడ్ , హసన్ , భరత్ , నరేష్ శెట్టి , శ్రీను , ఆంజనేయులు , కురుమూర్తి , పేరూర్ కిష్టారెడ్డి , రమేష్ , సుధాకర్ రెడ్డి , వెంకట్ రెడ్డి , సాకలి బుచ్చన్న , పి.వెంకటేష్ , రాంరెడ్డి , కృష్ణయ్య , శ్రీనివాస్ రెడ్డి , అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుటకు కార్యకర్తలు సన్నద్ధం కావాలి

### -బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ గణపురం కృష్ణ



**అక్షర విజేత జోగులాంబ గద్వాల్ ప్రతినిధి :** క్షేత్రస్థాయిలో మహనీయుల సిద్ధాంతాన్ని విస్తరింప చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ మరియు నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఇన్చార్జి గణపురం కృష్ణ అన్నారు. ఆదివారము ఉమ్మడి ఇటిక్యాల మండలం బీఎస్పీ సమీక్ష సమావేశము ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో మొదటి సామాజిక కార్యకర్త మహాత్మ జ్యోతిరావు పూలే మొదలుకొని బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరామ్ వరకు సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తరింప చేయాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాధించిన ఓటు హక్కు గురించి ఖచ్చితంగా ప్రజలకు తెలియజేసిన అవసరం బహుజన్ సమాజ్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పినట్టు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ప్రయాణించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలన్నారు. సర్పంచు, ఎంపీటీసీ, జడ్పిటిసి పదవులకు పార్టీ తరపున భారీగా నామినేషన్ దాఖలు చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బహుజన రాజ్యం ఏర్పడుతుందన్నారు. జిల్లాస్థాయి నాయకులు, అసెంబ్లీ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులతో పాటు కార్యకర్తలు కూడా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల సత్తా చాటడానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆకే పోగు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రేపల్లె రాజు, జిల్లా కార్యదర్శి వెంకటేష్ నాయక్, మండల స్థాయి నాయకులు మోహన్ రాజ్,ఆకేపోగు బిసన్న, గోపాల్, మధు, రామారావు, కార్యకర్తలు శాంతిరాజు, ఆశన్న,నాగేష్,లక్ష్మన్న,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టు యోగి రెడ్డి కి నివాళులు అర్పించిన జర్నలిస్టులు



**అక్షర విజేత మరిపెడ:-** ఇటీవల వరంగల్ లో ఆత్మహత్య చేసుకున్న జర్నలిస్ట్ యోగి చిత్ర పటానికి మరిపెడ మండల కేంద్రంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జర్నలిస్టులు.అనంతరం జర్నలిస్టు కిరణ్ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న యోగి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు గడ్డు పరిస్థితిని ఎదుర్కుంటున్నారని ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేయాలని తెలిపారు.

జర్నలిస్టు ల కనీస అవసరాలైన ఇంటి స్థలాలు,ఆరోగ్య కార్డుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులు ఆత్మ స్థైర్యం కోల్పోకుండా ఒత్తిడిని ఎదుర్కొనే అలవాటు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విష్ణు,చంద్ర శేఖర్, అనంత రాములు, అక్తర్,రాజేష్, సృజన్, వెంకటేశ్వర్లు,నాగరాజు,ప్రభాకర్, సారధి, వెంకటేశ్వర్లు, సుధాకర్,సంజీవ, తదితరులు పాల్గొన్నారు..

# శాంతి నిలయంకు 2.5 క్వింటాళ్ల బియ్యం అందించిన మార్పు సంస్థ



**అక్షర విజేత బోనకల్ :** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయంకు విజయవాడకు చెందిన కీ.శే బొమ్మిన దుర్గామల్లేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొమ్మిన యుగంధర్ 15000 రూపాయలు విలువచేసే 2.5 క్వింటాళ్ల బియ్యం ఆదివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ 2.5 క్వింటాళ్ల బియ్యం అందజేసిన బొమ్మిన యుగంధర్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యంగులకు చేయూత అందించాలని కోరారు. శాంతి నిలయానికి పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు అన్నవరపు శ్రీనివాసరావు , సోను తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు గురువు విద్యార్థుల సమ్మేళనం



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** పట్టణ కేంద్రంలోని విశ్వభారతి పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వభారతి పాఠశాలలో 2000-21 సంవత్సరాలలో పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు మొదటగా పూర్వ గురువులు విశ్వభారతి పాఠశాల కరస్పాండెంట్ బాల్రాజ్, MD రఫీ, సత్యనారాయణ అన్వర్ ,దశరథం, బాలరాజు. విష్ణు ప్రియ. ఉమాశంకర్, అగ్రిప్ప, లతోపాటు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిం చారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్లేష్, శ్రీరాములు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు బుచ్చన్న, జునైద్ లక్ష్మి, విద్యుల్లత, రమణమ్మ. వెంకట్ రాములు, రఘు. భరత్. రామకృష్ణ. నిరంజన్. తోపాటు పలువురు పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ ప్రతిభా పురస్కార అవార్డుల కోసం దరఖాస్తులు



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ. :** నారాయణపేట జిల్లాలోని నాయి బ్రాహ్మణ విద్యార్థులకు 2023 - 24 విద్యా సంవత్సరానికి గాను ప్రతిభ పురస్కార అవార్డులు అందజేయడానికై ఆగస్టు 20వ తేదీ లోపల పదవ తరగతి లో 9 జిపిఏ నుంచి 10 జీపీఏ వరకు ఇంటర్ 9 లో 9 జిపిఏ నుంచి పది జీపీఏ వరకు డిగ్రీలో 9 జీపీఏ నుంచి పది జిపిఎ వరకు విద్యార్థులు తమ జిరాక్స్ సర్టిఫికెట్లతను జిల్లా సంఘం అధ్యక్షులకు పంపగలరు అలాగే ఎంసెట్ నీటిలో సీట్లు పొందిన విద్యార్థులకు కూడా పురస్కార అవార్డులు అందజేయడం జరుగుతుంది. దయచేసి ఆయా మండల నాయి బ్రాహ్మణ సంఘాల నాయకులు 20వ తేదీ లోపు మీ మీ మండలాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల యొక్క పూర్తి వివరాలు జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ గారికి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ గారికి సమాచారం అందివ్వగలరు సెల్ నెంబర్ 9985441221,9381543395. లకు గాని 998 998 555 2 కు సమాచారం ఇవ్వగలరు

## మరణించిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ.** : మరికల్ మండల కేంద్రంలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లచ్చనోళ్ళ ఆంజనేయులు మరణించడం జరిగింది. ఈ విషయమై వారి పార్థివదేహానికి గ్రామ మాజీ ఎంపీటీసీ 3 సీమ గోపాల్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,దూల శ్రీనివాసులు ,బంగారు శ్రీనివాసులు,మ్యాతరి పరశురాము.బొందల కుంటరాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ. :** మరికల్ మండల కేంద్రంలోని ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన యువకుడు లచ్చనోళ్ళ ఆంజనేయులు శనివారం సాయంత్రం 4 గంటలకు గుండె పోటు తో మరణించడం జరిగింది.వారి కార్తీక దేహానికి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గ్రామ యువత అందరూ కలసి ఇరువై ఐదు వేల ఐదు వందల రూపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సహాయం గా అందజేయడం జరిగింది.ఈ సహాయానికి గ్రామ ప్రజలు యువత ను అభినందించడం జరిగిందనలు తెలిపారు.

## దేవరపల్లి తాసిల్దారిగా కె రాజ్యలక్ష్మి



**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం దేవరపల్లి తాసిల్దారు కే రాజ్యలక్ష్మి ఆదివారం బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు ఏలూరు జిల్లా కొయ్యలగూడెం లో పనిచేస్తు బదిలీపై దేవరపల్లి వచ్చారు. దేవరపల్లి తాసిల్దారిగా పనిచేసిన ఒకే ఆచారి. ఏఎస్ఆర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు అప్పటినుండి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఇంచార్జ్ తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. తాసిల్దార్ రాజలక్ష్మి కి సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## మొగుళ్ళపల్లి మండల ప్రజలకు 108 వాహన సేవలను అందించాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలానికి 108 వాహన సేవలను అందించి ఆపద సమయంలో ఉన్న ప్రజలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి కోరారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మారుమూల ప్రాంతమైన మొగుళ్లపల్లి మండలానికి 108 వాహనం లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు, ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు, ఆపద సమయంలో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. చిట్యాల మండల కేంద్రం నుండి 108 వాహనం వచ్చే వరకు సమయం సరిపోక..అత్యవసర పరిస్థితులలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో. .నూతనంగా ఏర్పడిన కొత్త మండలం టేకుమట్లకు 108 వాహనాన్ని కేటాయించి..ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పెద్ద మండలంగా పేరొందిన మొగుళ్ళపల్లి మండలానికి 108 వాహనాన్ని కేటాయించకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతు న్నారన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి 108 వాహనాన్ని కేటాయించాలని ఆకుతోట కుమారస్వామి ప్రజల తరపున వారికి విజ్ఞప్తి చేశారు.

## సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**-కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి...**

**-సిపిఐ డిమాండ్...**




**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ.** : దశాబ్దాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ కార్మిక చట్టాలు హక్కులను సక్రమంగా అమలు చేయాలని , దేశంలోని 50 కోట్ల మంది అసంఘటితనంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని రూపొందించి బిల్లును పార్లమెంటులో ఆమోదించి సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు

స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా నేటికీ రాజ్యాంగ పలలు అందడం లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న ఆవేదన వ్యక్తం చేశారు

ఆదివారం నాడు నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతంత్రానికి 77 సంవత్సరాలు నిండిన నేటికీ కోట్లాదిమంది పేదలు 25 రూపాయల చిందికి కూడా నోచుకోలేని పరిస్థితిలో ఉండడం అన్యమైన విషయమని ధనికులు పెట్టుబడిదారులు భూస్వాములు పెత్తందారుల ప్రయోజనాలను కాపాడడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి గాని పేదల పట్ల చిత్తశుద్ధిని కనబరచడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ మాట్లాడుతూ అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని , 50 కోట్ల మంది కార్మికులు కనీస సామాజిక భద్రత లేక శ్రమదోపిడికి గురవుతూ కట్టు బానిసల్లాగ వెట్టిచాకిరి చేయిస్తున్నారని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎ ఐ టి యు సి యూనియన్ అధ్యక్షులు భానుచందర్ కథలప్ప సురేష్ మల్లేష్ రాము నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల గ్రామంలో గల కేజీవిబి విద్యాలయంలో సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు కేజీవీబి విద్యాలయంలో జాతీయ జనరల్ కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ హనుమగౌడ్, రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నోముల సంపత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బట్టి దత్తాద్రి గౌడ్, జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు కార్య గంగాధర్, జిల్లా జాయింట్ కార్యదర్శి కుంట నవీన్, జిల్లా డైరెక్టర్ కటకం సమంత రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ చైర్మన్ కైరి నరేష్ గౌడ్, దావెల్లిఎల్లయ్య, మెల్ల రాజా గౌడ్, సాయిలు, కే.జీ.వీ.బి. విద్యాలయ ప్రిన్సిపల్, విద్యాలయ ఉపాధ్యాయుల బృందం తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సోషల్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి పెద్ద చేస్తే కాలుష్యం నివారించి, స్వచ్ఛమైన గాలిని మనుషులకు అందిస్తుందని, పుష్కలంగా వర్షాలు కురుస్తాయని వారన్నారు.చెట్ల పెంపకం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధతో మొక్కలు పెంపకం చేయాలని వారు కోరారు. అంతేకాకుండా పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినిలు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విని, శ్రద్ధతో చదువుకొని తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, తమ గ్రామానికి, మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు విద్యార్థినిలకు సూచించారు. విద్యాలయంలో గల మహిళా ఉపాధ్యాయులు సైతం విద్యార్థినులు ఉన్నత స్థాయిలో రాణించేలా విద్యాబోధన చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్లు, సభ్యులు, కే.జీ. విబి. విద్యాలాల్లో గల విద్యుత్ కొరత ఉందని, విద్యాలయానికి వెళ్లెందుకు రోడ్డు సౌకర్యం లేదని, ఐతం లేదని, దీంతో పలు ఇబ్బందుల్లో విద్య అభ్యాసం కొనసాగించవలసి వస్తుందని విద్యార్థులు విన్నవించారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీవిబి విద్యాలయంలో విద్యార్థినిల సౌకర్యార్థం వెంటనే శాశ్వతంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని, విద్యార్థినిల సంరక్షణకై వార్డెన్ లో నియమించాలని, పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే సమస్యలపై నాయకుల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి, తీసుకెళ్తామన్నారు.

## ఘనంగా బంజారుల తీజ్ వేడుకలు

**-అత్యంత భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు**

**-నృత్యాలతో అలరించిన యువతులు, యువకులు**

**-నగరంలోని పాలిటెక్నిక్ నుంచి కోర్టు వరకు ర్యాలీ**







**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** గిరిజనుల పండగైన తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ నుండి కోర్టు వరకు బంజారులు ర్యాలిని నిర్వహించారు. తీజ్ ఉత్సవం దీనిని తీజారి అని కూడా పిలుస్తారు. ఇది భారతదేశంలోని సంచార తెగకు చెందిన బంజారా సమాజానికి సంబంధించిన ముఖ్యమైన వేడుక. బంజారాలకు గొప్ప సాంస్కృతిక వారసత్వం ఉంది. తీజ్ గిరిజనుల సంప్రదాయాలలో ముఖ్యమైన భాగం. హిందూ పురాణాలలో మూలాలున్న ఈ పండుగ పురాతన కాలం నాటిది. వైవాహిక ఆనందం భక్తికి ప్రతీకగా శివ పార్వతిల కలయికను తీజ్ గుర్తుచేస్తుంది. తీజ్ శ్రావణ మాసం (జూలై-ఆగస్టు) యొక్క ప్రకాశవంతమైన సగం యొక్క మూడవ రోజున గమనించబడుతుంది. బంజారా మహిళలు తమ భర్తలు, కుటుంబాలకు ఆశీర్వాదం కోసం పార్వతీ దేవి కటాక్షం కొరకు ఉపవాసం, ప్రార్థనలు, పూజలు చేసారు. ఈ పూజ కార్యక్రమంలో పువ్వులు, ఆకులు, రంగురంగుల రంగోలీలతో గృహాలు, దేవాలయాలను అలంకరిస్తారు. జానపద పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేస్తారు. పార్వతీ దేవికి ప్రార్థనలు, పండ్లు స్వీట్లు సమర్పించారు. ఒకరికి ఒకరు బహుమతులు, సాంప్రదాయ వస్త్రాలను మార్పిడి చేసుకుంటారు. తీజ్ వైవాహిక సామరస్యం, ప్రేమ, భక్తి యొక్క ప్రాముఖ్యతను బలపరుస్తుంది. ఇది బంజారా సంస్కృతి, సంప్రదాయాలు సమాజ బంధాన్ని ప్రదర్శిస్తుంది. ఈ పండుగ బంజారా ప్రజల మధ్య ఐక్యత, సంతోషం, వేడుకలను ప్రోత్సహిస్తుంది. నిజామాబాద్ నగరంలో ఈ నెల 3వ తేదీ నుండి గిరిజన బంజారా మహిళలు యువతులు ఎంతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పెళ్లికాని ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో గోధుమ విత్తనాలతో కూడిన బుట్టలకు ఎంతో పవిత్రంగా నీరు పోసారు. ఐదు రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో బంజారా గిరిజన యువతులు తమ భవిష్యత్తు బాగుండాలని, సౌభాగ్యం నిండు నూరేళ్లు ఉండాలని నిర్వహించారు. ఇది గిరిజనుల ఆనవాయితీ. తొమ్మిది రోజులు పెళ్లికాని ఆడపడుచులు పూజలు నిర్వహించిన అనంతరం నగరంలోని ఖిల్లా ప్రాంతంలో ఉన్న రఘునాథ చెరువులో నిమజ్జనం చేసారు. బంజారా తీజ్ ఫెస్టివల్ అనేది ఒక శక్తివంతమైన అర్ధవంతమైన వేడుక, ఇది సంఘం యొక్క గొప్ప వారసత్వం, సాంస్కృతిక గుర్తింపును ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ నాయక్ (ఆర్టిఓ), డా.బిలోజి నాయక్, డాక్టర్ మోతిలాల్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ దీపక్ రాథోడ్, పాండు నాయక్, బలరాంనాయక్, మాజీ కార్పొరేటర్ చాంగు బాయి, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాకు నువ్వు రక్షా, నీకు నేను రక్షా - మనమిద్దరం దేశానికి రక్షా

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నాకు నువ్వు రక్షా, నీకు నేను రక్షా – మనమిద్దరం దేశానికి రక్షా అని బ్రహ్మకుమారిలను ఉద్దేశిస్తూ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాన్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 7వ డివిజన్ శాంతి భవన్ లో బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షా బంధన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోదరాభావానికి ప్రతీకగా భారతదేశం అంత జరుపుకునే రాఖీ పండుగ అనాదిగా వస్తుందని, భారతదేశానికి ఒక గొప్ప చరిత్ర ఉందని, భారతీయులంతా నా సోదరిమనులంటు పరాయి స్త్రీ ని కూడా అక్కగా, చెల్లిగా చూసే గొప్ప సంస్కృతి మన దేశంలోనే ఉందని అన్నారు. అలాంటి సంస్కృతిని, సోదరాభావన్నీ పెంపొందించే పండుగే రాఖీ అని, ఈ రాఖీ అనేది అన్న-చెల్లికి, అక్క – తమ్మునికి రక్షాగా ఉంటు మనమంతా ఈ దేశానికి భరతమాతకు రక్షా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుండే



పిల్లలో సోదరాభావన్నీ, దేశ భక్తిని నింపే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓం శాంతి భవన్ సభ్యులు బికే వనజ, బికే సుజాత, బీజేపీ, 7వ డివిజన్ కార్పొరేటర్ సుక్క మధు, బీజేపీ నాయకులు ఇప్పకాయల కిషోర్, మఠం పవన్, కిరణ్, దీపక్, బాబీ సింగ్, శేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టుకున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం



**అక్షర విజేత, మోర్తాడ్ :** స్పెషల్ టాక్స్ ఫోర్స్ ఓ.డి. ఏ.ఎస్.ఓ. శ్రీధర్ రెడ్డి బృందం ఆధ్వర్యంలో మోర్తాడ్ పోలీస్ స్టేషన్కు అతి సమీపంలోఉన్న అతిపెద్ద షెడ్డు గోదాం నిర్మించి అందులో పి.డి. ఎస్. బియ్యం తీసుకొచ్చి గోదాంలో నిల్వ చేసుకొని, ఎప్పటికప్పుడు పిడి ఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని ఓ.డి. ఏ.ఎస్.ఓ. అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. విశ్వసనీయ సమాచార మేరకు ఓడి ఏఎస్ఓ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా ఒక షెడ్డు గోదాములో అధిక సంఖ్యలో పి.డి.ఎస్ బియ్యం అధిక సంఖ్యలో పట్టుకోవడం జరిగిందన్నారు. తమకు మోర్తాడ్ లో నాలుగు వ్యాపారస్తులు గత కొంత సంవత్సరాలుగా అక్రమ పిడిఎఫ్ బియ్యాన్ని సేకరించి, నాలుగు ప్రాంతాలలో నిల్వ ఉంచి, ఎప్పటికప్పుడు అక్రమంగా బియ్యాన్ని తరలించడం జరుగుతుందని, దీంతో మిగతా ప్రాంతాలలో పి. డి.ఎస్.అక్రమ బియ్యం సేకరించే అక్రమ వ్యాపారస్తులు ఒక బిల్డింగు ముందు గల రెండు షట్టర్లలో బియ్యం కాళీ చేసినట్లు తేట తెల్లమవుతుందన్నారు. మరో రెండు ప్రాంతాలు నిలువ చేసిన ప్రాంతాలు తెలియక పోవడంతో తనిఖీ చేయలేకపోవడం విశ్వాస నియా సమాచారం ఇచ్చిన వ్యక్తిచేసిన పూర్తిస్థాయి సమాచారం అందించకపోవడం, లేదా సమాచారం లీక్ కావడం, జరిగి ఉండవచ్చని, దీంతో మరో నలుగురు వ్యాపారస్తుల పూర్తిస్థాయి పి.డి.ఎస్. బియ్యం నిల్వచేసే ప్రాంతాలను పూర్తిసమాచారం తెలుసుకొని ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా దాడులు నిర్వహించి పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా నిషేధించి తీరుతామన్నారు. అధిక సంఖ్యలో దొరికిన పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవరైనా ఎక్కడైనా పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు చేస్తే తమకు సమాచారం అందిస్తే, వారి పేర్లను గోప్యంగాఉంచుతామని, జిల్లా ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఓ.డి, ఏ.ఎస్.ఓ. శ్రీధర్ రెడ్డి కోరారు. ఆయన వెంట టాస్క్ ఫోర్స్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇండ్లలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కాలనీవాసులు





**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన భీంగల్ కేంద్రంలో గల డబుల్ బెడ్ రూమ్, కెసిఆర్ కాలనీ వాసులు పలు సమస్యలతో కొట్టు మిటాడుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో అపరిశుభ్రత, చెత్త చెదారం, సీ.సీ. డ్రైనేజీలలో నీటి నిల్వ, డబుల్ బెడ్ రూమ్ కాలనీ ముందు ఆవరణలో చిరుజల్లులు కురిసిన నీరు బయటకు వెళ్లకుండా చెరువుల తలపించే విధంగా నీరు నిలిచి ఉండి, దోమలు పెరిగి పోతున్నాయని, దీంతో కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నారని డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు వాపోతున్నారు. గత ఏడాది క్రితం భీంగల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ప్రారంభించి లబ్ధిదారులకు ఇల్లు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నివసిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు గ్రామపంచాయతీ గాని, మున్సిపల్ అధికారులు గాని వచ్చి పరిశీలించి నా దాఖలు లేవని డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు, మండల అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించిన, పారిశుధ్యం పై దృష్టి సారించడం లేదని, దీంతో విష జ్వరాలతో కాల్నివాసులు బాధపడుతున్నారని వారి పేర్కొన్నారు. మరిన్ని సీ.సీ.డ్రైనేజీలు, ఏర్పాటు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ కాలనీ ఆవరణలో చుట్టూ ప్రాంతంలో నీటి నిల్వ లేకుండా, మొరం పోసి చదువు చేసి చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా పూర్తి స్థాయి ఆవరణలో సీ.సీ. ఏర్పాటు చేయాలని, పలు సౌకర్యాలు కల్పించాలని భీంగల్ పట్టణ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించడం లేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూమ్ లో గల కాలనీవాసుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని, తమకు సౌకర్యాలు కల్పించి అనారోగ్యానికి గురికాకుండా చూడాలని జిల్లా కలెక్టర్కు కాలనీవాసులు పత్రిక ముఖంగా వేడుకుంటున్నారు.

# అనారోగ్యం తో ఆశ కార్యకర్త మృతి

## -పని ఒత్తిడి వల్లే ఆరోగ్యం క్షీణించి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపణ

**అక్షర విజేత జోగులాంబ గద్వాల్ ప్రతినిధి :** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల పరిధిలోని పచర్ల గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త మహబూబ్ బి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆశ కార్యకర్తగా విధులు కొనసాగిస్తున్న మహబూబ్ బి (46) గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉంది.

అయితే వ్యాక్సిన్ లకు సంబంధించిన డ్యూటీ మరియు మీటింగులు ఉండడం వల్ల విశ్రాంతి తీసుకోకుండా డ్యూటీ చేయడంతో ఆరోగ్యం మరింత క్షీణించి శనివారం రాత్రి



సీరియస్ గా ఉండడంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆమె చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. పని ఒత్తిడి వల్లే మహబూబ్బి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతురాలికి ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడపిల్ల ఉన్నారు. ఈమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆశా కార్యకర్తల, యూనియన్ డిమాండ్ చేశారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు





**అక్షర విజేత, గోపాలపురం :** గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల గ్రామంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలలో గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి దొడ్డి గర్ల. సువర్ణ రాజు పాల్గొన్నారు దీర్ బహదుర్ కుటుంబంలో జరిగిన ఓణీల ఫంక్షన్, అంబటి రఘు కుటుంబంలో జరిగిన ఓణీల ఫంక్షన్, ఆలపాటి బోస్ మేనకోడలు నిశ్చయ తాంబూలాల శుభకార్యాలకు హాజరయి నూతన వధూ వరులను జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు ఆశీర్వదించారు ఈ శుభకార్యంలో మాజీ పార్లమెంటు సభ్యులు మాగంటి బాబు హాజరయ్యారు. వారిని సువర్ణ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. . వీరితో మండల అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి , ద్వారకా తిరుమల జనసేన నాయకులు పాల్గొన్నారు.

# దేవరపల్లి ఎస్సై ను కలిసిన జనసేన గోపాలపురం ఇన్చార్జ్ సువర్ణ రాజు



**అక్షర విజేత, గోపాలపురం :** దేవరపల్లి మండలానికి సబ్ ఇన్ స్పెక్టర్. గా. వచ్చిన.వి సుబ్రమణ్యం ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేష్ మండల కమిటీ సభ్యులు నాని, మధు, యాదవోలు జనసేన పార్టీ అధ్యక్షులు అనిశెట్టి శ్రీనివాస్ , బంధపురం గ్రామ అధ్యక్షులు బాలం బాబీ , బల్ల రాము, అడబాల మణికంఠ, జాజిమొగ్గల శ్రీను,(జే కే)పసుపులేటి శివ నాగ ప్రసాద్, సూరిశెట్టి బాలు. మలే సతీష్, కోడమంచిలి శ్రీనివాసరావు, చిడిపి చందు, సింగ్, బాలు తదితరులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ తల్లికి బోనమెత్తిన గ్రామ ప్రజలు



**అక్షర విజేత మరిపెడ:-** మండలంలోని గుండెపుడి గ్రామంలో ఆదివారం మహిళలు ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తి శ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారికి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి ముక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతను వేడుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి పసుపు కుంకుమలతో చీరలు



సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ నృత్యాలు చేస్తూ సంతోషంగా బోనాలు పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రతి కుటుంబం విలసిల్లాలని ముత్యాలమ్మ తల్లి ని వేడుకున్నారు. బోనాల సంబరాలలో ఆలయ నిర్వాహకులు గడ్డం వెంకట్ రెడ్డి గడ్డం విద్యాసాగర్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల ఆగడాలకు అడ్డే లేదా

-ఏదేచాగా అక్రమ కల్ప రవాణాను కొనసాగిస్తున్న

అక్రమార్కులు పట్టించుకోని అటవీశాఖ అధికారులు



అక్షర విజేత మెదక్ ప్రతినిధి. : మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం లోని. సర్దేనా. మరియు మగ్గంపూర్ అలాగే హవేలి ఘనపూర్ మండలం కేంద్రం అయినటువంటి. మండల కేంద్రంలోనూ అదే పరిస్థితి నెలకొంది చెట్ల నరికివేత వలన కాలుష్యం వెదజల్లుతుందని తెలిసినా కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అటువంటి పచ్చదనం స్వచ్ఛందనం కార్యక్రమం ని నిర్లక్ష్యం పరిచే విధంగా చెట్ల నరికివేతను పట్టించుకోనే నాథుడే కరువై నా చెందంగా హవేలీ ఘనపూర్ మండలం దాపురించిందని ఏ ఒక్క ఫారెస్ట్ ఆఫీసర్ కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అక్రమార్కులపై చెడ్డరీత్యా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఒరిగిన విద్యుత్ స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

-బెంబేలెత్తిపోతున్న వాహనదారులు,ప్రయాణికులు.

-అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలి.

-వాహనదారులు ప్రయాణికులు ప్రజలు విన్నపం.



అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో: షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లి రైల్వే స్టేషన్ వైపు వెళ్లే గేట్ వద్ద విద్యుత్ స్తంభాలు ఒకవైపు ఒరిగి ప్రమాదభరితంగా మారాయి.దీంతో విద్యుస్తంభం ఏ క్షణమైన కూలిపోయే ప్రమాదం ఉందని వాహన దారులు ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు.అసలే వర్షాకాలం,ఆపై ప్రధాన రైల్వే కూడలి,పైగా వర్షాకాలం సమయంలో ఈదురు గాలులకు ఎక్కడ పడిపోతుందోనని భయపడుతున్నారు.నిత్యం పొద్దున్న లేస్తే అర్ధరాత్రి వరకు భారీ వాహనాలతో పాటు స్కూల్ బస్సులు,ప్రభుత్వ ప్రైవేటు, వాహనాలు, ప్రయాణికులు,ప్రజలు ఈ రైల్వే గేటు నుండి వెళు తుండడంతో ఎప్పుడు ఏమవుతుందో అని తెలియని ఆందోళన గురవుతున్నారు.ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు...

## మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా గజవెల్లి సుదర్శన్



అక్షర విజేత కొండపాక : కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గజవెల్లి సుదర్శన్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ నా పై ఉన్న నమ్మకంతో పదవి అప్పజెప్పిన నర్సారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ మరియు యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరినీ కలుపుకుని అందరితో మమేకమై పార్టీ కోసం పని చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగా రావు లకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో కోయెడ వెంకటేశం,బురుగుల సురేందర్ రావు, సిద్ధు, నరేందర్ రావు కనకరావు తదితరులు పాల్గొన్నారు...

# అంబరాన్ని అంటిన బంజారుల తీజ్

-బంజారుల సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగ

- పండుగ వేడుకలలో పాల్గొన్న ఉద్యోగస్తులు,వ్యాపారవేత్తలు





అక్షరవిజేత బయ్యారం : గిరిజన తండాల్లో తీజ్ పండుగ సందడి నెలకొంది.తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయంగా ఈ తీజ్ పండుగను లంబాడీలు ఘనంగా జరుపుతారు.ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది.తీజ్‌ను ఎనిమిది రోజుల పాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు.మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో తీజ్ పండుగ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.తమకు మంచి వరుడు దొరకాలని పెళ్లీడు యువతులు తొమ్మిది రోజుల పాటు నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత.నేటి హైటెక్ యుగంలోనూ తండాల్లో గిరిజనులు తమ సంప్రదాయాలను ఇంకా కొనసాగిస్తున్నారు.పెళ్లికాని యువతులు వెదురు తట్టలో పుట్ట మట్టిని తెచ్చి అందులో నవధాన్యాలు విత్తుతారు.9రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉంటూ ప్రతిరోజూ ఉదయం సాయంత్రం మొలకలకు నీళ్లు పోస్తూ పూజలు చేస్తారు.ఈ కార్యక్రమాలన్నింటికి ఒక అమ్మాయి నాయకురాలిగా వ్యవహిస్తుంది.ఆమె తొమ్మిది రోజుల పాటు ఆకు కూరలు తింటూ పెళ్లి కాని యువతులంతా బావి దగ్గరకు వెళ్లి పరిశుభ్రమైన ఇత్తడి బందెల్లో నీళ్లు తెచ్చి పాటలు పాడుతారు.తరువాత గోధుమలు చల్లిన బుట్టలను తండా నాయకునికి ఇంటి ముంగిట్లో అరుగుపై కాని,వేదికపై గాని పెడతారు.మరుసటి రోజు నుంచి తొమ్మిది రోజుల పాటు రోజుకు మూడుసార్లు అమ్మాయిలు బుట్టల్లో నీళ్ల పోస్తు పాటలు పాడుతారు.తీజ్ పండుగను సేవా బాయ దండియాడి అనే దేవత జరిపిస్తుందని,తీజ్ బుట్టలను పెట్టించిన దేవతనే స్వయంగా ఈ పండుగను జరిపిస్తుందని గిరిజనులు విశ్వసిస్తారు.ఏడో రోజు ఢమోళి అనే కార్యక్రమం నిర్వహిస్తారు.ప్రతి ఇంట్లో బియ్యం పిండితో చుర్మో రొట్టేలు చేసి వాటిని బెల్లంతో కలిపి ముద్దలు చేస్తారు.మరోవైపు తీజ్ ఉన్న ఇంటి ఆవరణలో సేవాబాయి,మెరామల పూజలు నిర్వహిస్తారు.మెరామల పూజ ఇంటి ముందు జొన్నలు నింపిన గోనే సంచులు ఉంచి దానిపై ఒక చిన్న బిందేలో నీళ్లు పోసి అందులో వేప మండలు వేస్తారు.మేక పోతులను తెచ్చి గోనె సంచులకు ఎదురుగా నిలబెట్టి దాని తలకు కాళ్లకు పసుపు రాస్తారు.నోటిలో నీళ్లు పోస్తారు.మెరామతల్లికి బలి ఇవ్వడం లంబాడీల ఆచారం.9రోజుల తర్వాత నిమజ్జన వేడుకలను సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. తొమ్మిదవ రోజు పెళ్లి కాని యువతులు ఉదయం అందరూ కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ఉయ్యాల ఆట ఆడుతారు.పాటలు పాడుతూ ఆ రెండు బొమ్మలను ఉయ్యాలలో కూర్చోబెట్టుకొని ఉయ్యాలలో ఊగుతూ పాటలు పాడుతారు.నూతన వస్త్రాలు ధరించి సంప్రదాయ నృత్యాలు ఆటలతో అలరిస్తారు.నవధాన్యాల మొలకలను తాండాలోని ఆలయం వద్ద ఒక చోట చేర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేస్తారు.నిమజ్జనం జరిపే చివరి రోజు వేడుకలు కన్నుల పండుగగా జరుగుతాయి.వివిధ గ్రామాల్లో ఉండే తమ బంధుమిత్రులను ఆహ్వానిస్తారు.చదువుల కోసం ఉద్యోగరీత్యా పట్టణాలు,నగరాల్లో స్థిరపడ్డ వారు సైతం తీజ్ పండగ కోసం తండాలకు చేరుకుంటారు.ప్రధాన వీధుల మీదుగా ఊరేగింపుగా బయలుదేరు తారు.నిమజ్జనం తీజ్ బుట్టల్ని నీళ్లలో వదిలేయడం ఆచారం.దీంతో తీజ్ పండుగ ముగుస్తుంది.కొన్ని చోట్ల గ్రామ కమిటీలు ఈ పండుగ నిర్వహిస్తుండగా మరికొన్ని చోట్ల గిరిజనులు ఈ ఆచారాన్ని ప్రతి ఏటా కొనసాగిస్తున్నారు.

## బదిలీపై వెళ్లిన మండల ప్రత్యేక అధికారికి సన్మానం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ మోర్తాడ్ మండలంలో ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించారు. బదిలీపై మండల ప్రత్యేకఅధికారి జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మధుసూదన్ బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో మండల, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయనకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, మోర్తాడ్ గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, అర్గుల్ల్ రమేష్ , మండల కిసాన్ కేత్ అధ్యక్షులు, సొసైటీ బద్దం మహిపాల్, మాజీ ఉపసర్పంచ్ భూమారెడ్డి, కొమ్మిరేరాజేశ్వర్, కొమిరే శ్రీధర్ , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం రాజశేఖర్ రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ , పలువురు నాయకులతోపాటు, మోర్తాడ్ మండల తాసిల్దార్ సత్యనారాయణ,ఎం.పీ.డీ.వో తిరుమల. ఎంపీ ఓ శ్రీధర్, మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.వో. లావణ్య, ఈజీఎస్ అధికారి ఏపిఎం శకుంతల, ఐకెపి అధికారి ప్రమీల, ఐకెపి సీ.సీ.లు, మోర్తాడ్ జీ.పి.కార్యదర్శి శ్రీనివాస్, మండల కార్యదర్శి స్వప్న, మండల కార్యదర్శులు, కారోబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల,గ్రామ సిబ్బంది, పలువురు మండల ప్రత్యేక అధికారికి పూలమాలవేసి, సాల్వాలు కప్పి, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యక్తి అదృశ్యం



అక్షర విజేత, మోర్తాడ్ : వేల్పూర్ మండలంలోని జాన్కంపేట గ్రామంలో నివాసం ఉంటున్న మహారాష్ట్రకు చెందిన జైపాల్ హనుమంత రావు అనే వ్యక్తి అదృశ్యం అయ్యాడని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. మహారాష్ట్ర నుండి జీవనోపాధి నిమిత్తం గత నెలలకు భార్యతో పాటు జాన్కంపేట్ గ్రామానికి గత నెలల క్రితం విచ్చేసి, కూలి నాలి పనులు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. నిన్న సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంట్లో భార్యతో గొడవపడి ఇంట్లో భార్యకు చెప్పకుండా జైపాల్ హనుమంత రావు ఎక్కడికో వెల్లిపోయాడని, భార్య ఎంత వెతికినా అతని ఆచూకీ లభించలేదని ఎస్సై తెలిపారు. భార్య ఆశరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. మహారాష్ట్రకు చెందిన జైపాల్ హనుమంత రావు ఎక్కడైనా, ఎవరికైనా కనిపిస్తే వేల్పూర్ మండలం పోలీస్ స్టేషన్ నంబర్ 8712659862 ఫోన్ చేసి సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు.

## లక్ష బిల్వార్చన ఆహ్వాన పత్ర ఆవిష్కరణ



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ, : మరికల్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు స్థానిక శివాలయంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి లక్ష బిల్వార్చన ఆహ్వాన పత్ర ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు జగదీశ్వర్ ,ప్రధాన కార్యదర్శి శివకుమార్, అడ్వకేట్ అయ్యప్ప మరికల్ మండల అధ్యక్షులు ఎల్తిప్పయ్య రామలింగం ,శంకరప్ప, జంగం వీరన్న ,ఎస్కే చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఆద్వానంగా మోర్తాడ్ ప్రభుత్వ పశు వైద్యశాల

## -పట్టించుకోని జిల్లా అధికారులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పశు వైద్యశాల కేంద్రం పశువుల సంరక్షణకై గత ప్రభుత్వం మోర్తాడ్ గ్రామంలో ప్రాథమిక పశు వైద్యశాల కేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా, పశువైద్యాధికారి, అటెండర్ ను, ఇతర గ్రామాలలో పశువులకు వైద్యం అందించేలా కొంతమందిని ప్రైవేట్ వ్యక్తులను నియమించింది. గత ప్రభుత్వ హయాంలోనూ గత ప్రభుత్వ నాయకుల అండదండలతో అప్పటి పశు వైద్యాధికారి ఇష్ట రాజ్యాంగ పశు వైద్య కేంద్రానికి వస్తూ, వెళ్తూ, ఇష్టరాజ్యంగా విధులు నిర్వహించేవారు. అంతేకాకుండా అప్పట్లో బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమ యాదవ కుల సంఘాల సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున గొర్రెలను అందజేయడం జరిగింది. గత మోర్తాల్లో పశువైద్యాధికారిగా విధులు నిర్వర్తించిన అధికారి లబ్ధిదారులకు గొర్రెల పంపిణీలో అవినీతి అక్రమాలకు పాల్పడి, ముడుపులుదండుకున్నట్లు ఎన్నో ఆరోపణలు, విమర్శలు వెళ్ళువెత్తాయి. దీంతో అధికారి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పైరవీలు కొనసాగించి ఇతర ప్రాంతానికి బదిలీ చేయించుకోవడం జరిగిందని ఆరోపనాలు వెలువత్తాయి. దీంతో మోర్తాడ్ నూతన పశు వైద్యాదికారిగా విచ్చేసిన అధికారి సైతం వారానికి రెండుసార్లు మోర్తాల్లోని పశు వైద్య కేంద్రానికి వచ్చి, హాజరు వేసుకొని హాజరు వేసుకొని వెళ్తుంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు అటెండర్ సమయానికి ఉదయం పూట వచ్చి పశు వైద్య కేంద్రం తలుపుల యొక్క తాళాలు, తలుపులు తెరిచి, కార్యాలయంలోపల, బయట శుభ్రం చేసి, కార్యాలయంలో గల టేబుల్ సైతం శుభ్రపరచి అధికారి కోసం సిద్ధం చేసేవారు. ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారలేకపోవడం అందుకు నిదర్శనం మోర్తాడ్ లో గల ప్రాథమిక పశువైద్య కేంద్రం లో పశువైద్యాధికారి ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో, ఎన్ని రోజులకు వస్తారో, తెలియక పశు వైద్య కేంద్రానికి ఎద్దులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, రోగాల బారిన గురవుతే మోర్తాల్లోని ప్రాథమిక పశు వైద్యశాలకు ప్రతిరోజు గొల్ల కురుమ యాదవ, గొర్రెలు మేకలు పెంపకం దారులు ప్రతిరోజు కార్యాలయానికి వస్తూ, చేసేదేమీ లేక తిరిగి వెళ్ళిపోతున్నారు. వర్షాకాల బావ పరిస్థితి కావడం వల్ల, తోటలలో, పంట పొలాల్లో రైతులు పుష్కలంగా పంటలు సాగు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో పంటలకు ఎరువులు చల్లడం, స్ప్రే చేయడం వల్ల గొర్రెలు, మేకలు, బర్రెలు, పలు ఇతరత్రా పశువులు ఎరువులు చల్లిన, స్ప్రే చేసిన, లేదా ఇతర విష ఆకులను తిని అనారోగ్యానికి గురవుతున్నాయి. ఇటీవల ఒక మహిళ తమ గొర్రెలు, మేకలు, ఆరోగ్యానికి గురయ్యాయని గత మూడు రోజులుగా మోర్తాడ్ లోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం కు వచ్చి కొన్ని గంటల తరబడి వేచి ఉండి చూసి తిరిగి తమ గ్రామానికి, ఇంటికి వెళ్తుంది , పశు వైద్యాధికారి విధుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో నిదర్శనంగా నిలిచిందని స్థానికులు, మండల వాసులు పేర్కొంటున్నారు. పశు వైద్య కేంద్రం కార్యాలయంలో ఎవరు లేకున్నా ఫ్యాన్లు మాత్రం తిరుగుతూనే ఉంటాయని, పశువులవైద్యాధికారి విధులకు రాకపోతే, అటెండర్ మాత్రం తాళం వేసి ఇంటికి వెళ్లి పోతుంటారు.అటెండర్ మాత్రం వచ్చి అన్ని శుభ్రం చేసి, పశువైద్యాధి కారి విధులకు రాకపోవడంతో, బైక్ పై అటు ఇటు తిరుగుతూ, చేసేదేమీ లేక ప్రాథమిక పశు వైద్య కేంద్రం కు తాళం వేసి అటెండర్ తన వంతు విధులు నిర్వహించి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అధికారులు చిత్తశుద్ధితో మెరుగైన విధులు నిర్వహిస్తారని, ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆశించారు. కానీ ప్రజల ఆశ మేరకు అధికారుల తీరు మారకపోవడం పట్ల సర్వత్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. విధుల పట్ల చిత్తశుద్ధి లేని మోర్తాడ్ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పశు వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారిని వెంటనే మోర్తాడ్ నుండి ఇతర ప్రాంతానికి బదిలీ చేయాలని, విధులు చిత్తశుద్ధితో స్థానిక నుండి గొర్రెలకు మేకలకు పశువులకు చికిత్సలు అందించే పశువైద్యాధికారిని మోర్తాడ్ లో నియమించాలని స్థానికులు పేర్కొంటున్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇష్ట రాజ్యాంగ విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని వీధుల పట్ల చిత్తశుద్ధిలేని మోర్తాడ్ ప్రభుత్వ ప్రాథమిక పశువైద్య కేంద్రం వైద్యాధికారి పై, కఠినమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు....

# ప్రజల కోసమే ప్రతి రూపాయి

- **తండాల అభివృద్ధే ధ్యేయం**
- **మరిపెడ మాజీ జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్ నాయక్**
- **మూలమర్రి తండా జీపీలో రూ.10లక్షలతో హైమాస్ట్ లైట్లు**

**అక్షర విజేత మరిపెడ:-** నమ్మకంతో ఎన్నుకున్న ప్రజల కోసం పని చేయటమే నిజమైన ప్రజాసేవ అని, తండాల అభివృద్ధికి గత ఐదేళ్లుగా విశేష కృషి చేశానని అందులో భాగంగా రాత్రుళ్లు తండా వాసులకు ఇబ్బంది కలుగ కుండా హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు మరిపెడ మాజీ జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్ అన్నారు. ఆదివారం ఆమె మరిపెడ మండలంలోని మూలమర్రి తండా జీపీ పరిధిలో గత నెల జడ్పీ నిధుల నుంచి మంజూరైన సుమారు రూ.10లక్షలతో ఆరు హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి ధరంసోథ్ రెడ్యా నాయక్ కృషితో తండా అభివృద్ధికి, లంబాడిల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేసానన్నారు. ప్రజా సేవకు అంకితభావంతో పని చేయటం ఎంతో సంతృప్తినిస్తుందని, ఎన్నో ఏళ్లుగా వెనుకబడి ఉన్న గిరిజనులు, వారి తండాల అభివృద్ధికి అన్ని విధాల సహాయ సాకారాలు అందిస్తానన్నారు. తండాల అభివృద్ధికి జడ్పీ నుంచి కొట్లాడి మరి నిధులు తెచ్చానని, మౌళిక వసతుల కల్పనకు గత ఐదేళ్లుగా



ఎనలేని కృషి చేశానని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో లంబాడీల కోసం మరింత కృషి చేస్తానని అన్నారు

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూక్య రఘు , తేజావత్ సక్రాం , ధరావత్ హుస్సేన్ , వాంకుడోతు బాలాజీ, ధరావత్ సోమాణి, తీరుపతీ, సేశు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ పోర్స్ దాడి

## -10140 నగదు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**నగరంలోని 4వ టౌన్ పరిధిలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఆదివారం సిపి ఆదేశాల మేరకు ఏసీపీ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సిఐ పురుషోత్తం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 11మంది పేకాట రాయళ్లు,8 సెల్ ఫోన్లు, 10140 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి 4వ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.



# సమాజ సేవకులు పైపుల రాజారెడ్డి మృతి సమాజానికి తీరని లోటు





**అక్షర విజేత, మోర్తాడ్ :** సమాజ సేవకులుపైపుల రాజారెడ్డి మృతి సమాజానికి తీరని లోటని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీమంత్రి, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన రాజారెడ్డి మృతి చెందగా వారు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా ఎందరో పేద విద్యార్థులకు పైపుల రాజారెడ్డి ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం అందజేశారని వారు కొనియాడారు. అలాగే లాలన వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి నీడలేని ఎందరో వృద్ధులకు ఆశ్రమంలో చేర్పించుకొని, లకు ఎనలేని సేవ చేశారని వారన్నారు. పైపుల రాజారెడ్డి చేసిన సేవలను గుర్తించుకుంటూ, సమాజ హితం కోరే రాజారెడ్డి లాంటి మనిషి మన మధ్య లేకపోవడం తీరంలోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరచి, మనోధైర్యం అందజేసి, సానుభూతిని తెలియజేశారు.

# ప్రమాదం పొంచి ఉంది

## కోతకు గురవుతున్న. పోలవరం కుడి కాలువ ఏ టిగట్టు





**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి గ్రామంలో దేవరపల్లి పల్లంట్ల గ్రామాల మధ్యన గల బిడ్జి ఏటిగట్టు కోతకు గురవుతుంది దేవరపల్లి నుండి పల్లంట్ల మీదుగా ఉన్న రహదారికి సంబంధించి పోలవరం మరియు తాడిపూడి కాలువ పై నిర్మించి ఉన్న బ్రిడ్జి ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు దేవరపల్లి వైపుగా బ్రిడ్జ్ ఆనుకొని ఉన్న రోడ్డు కోతలకు గురవుతుంది. ఈ మార్గం గుండా నిత్యం 15 గ్రామాలకు చెందిన ఎంతో మంది ప్రజలు వాహనాలపై రాకపోకలు సాగిస్తూ ఉంటారు అలాగే వ్యవసాయ రైతులు కూడా ట్రాక్టర్లతో ఈ మార్గం గుండా ప్రయాణిస్తూ వ్యవసాయపనులు చేసుకుంటూ ఉంటారు. పాఠశాల విద్యార్థులు కూడా నిత్యం బస్సులలో ఈ మార్గంలోనే ప్రయాణిస్తూ వుంటారు ఈ బ్రిడ్జికి సంబంధించి దేవరపల్లి వైపుగా ఆనుకుని ఉన్న రోడ్డు కోతకు గురికావడంతో ప్రజలు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, ముందస్తు చర్యలు తీసుకొని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి మరమ్మతులు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# మాజీ సర్పంచ్ దడివే నవీన్ కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామానికి చెందిన రైతు యువ నాయకుడు, మాజీ సర్పంచ్ దడివేనవీన్ జన్మదినోత్సవ వేడుకలను తమ కుటుంబ సభ్యుల మధ్య జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ దడివే నవీన్ కు, బి. ఆర్ .ఎస్ . మండల పార్టీ అధ్యక్షులుకల్లెడ ఏలియా, ఎంపీపీ శివ లింగు,శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బద్దం రవి, మోర్తాడ్ మాజీ సర్పంచ్ భోగా ధరణి, మాజీ ఉప సర్పంచ్ జె.సి. గంగారెడ్డి, తాజా మాజీ సర్పంచులు సర్పంచ్ చిన్నారెడ్డి, ధర్మోర,శేట్పల్లి, పాలెం పలు గ్రామాల సర్పంచులు మండల రాజేశ్వర్, సెట్ పెల్లి శ్రీనివాస్, బద్దం సంతోష్, ఎంపీటీసీలు శాస్త్రి, దేవతి అశోక్, పలువురు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, మాజీ సర్పంచ్ పుట్టినరోజు వేడుకలకు కేకులు కట్ చేసి సంబరాల మధ్య మాజీ సర్పంచ్ దడివే నవీన్ కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవాలని, రాజకీయాలలో మరింత ఉన్నత స్థాయికి రాణించాలని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయాలని, పిల్లాపాపలతో కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని మాజీ సర్పంచ్ దడివే నవీన్ కుటుంబ సభ్యులకు సైతం, ఆశీర్వదిస్తూ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉరివేసుకొని వ్యక్తి మృతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని గోషాలా రోడ్డులో ఎస్ఎస్ పార్కింగ్ స్థలం, శైలాజ గ్రౌండ్ మధ్యలో చెట్ల పొదల్లో ఒక గుర్తు తెలియని (40) సంవత్సరాల వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డటు ఆ కాలనీ వాసి మహమ్మద్ తౌఫిక్ ఆదివారం ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఈ ఆత్మహత్య (10) రోజుల క్రితం జరిగినట్లు తెలుస్తుందన్నారు. పోలీసు కేసు నమోదు చెసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చెరువులో మునిగి యువకుడు మృతి



**అక్షర విజేత నిజాంసాగర్ :** చెరువులో మునిగిన యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. యువకుడు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావు పల్లి గ్రామం విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు చెరువు లో పడి నంగి ప్రభాకర్( 27 )మృతి చెందాడు. ఆదివారం ఉదయం చెరువులో దిగిన యువకుడు ఈత రాకపోవడంతో నీట మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఇటీవల చెరువులో చేపట్టిన మొరం త్రవ్వకాలతో భారీ గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిందని చెబుతున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

# వరదలకు కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యామ్ గేట్..



**అక్షరవిజేత బెంగళూరు :** కర్ణాటక రాష్ట్రం పరిధిలో ఉన్న తుంగభద్ర డ్యామ్ గేట్ వరద ఉధృతికి కొట్టుకుపోయింది. రాత్రి హొస్పేట వద్ద చైన్ లింక్ తెగడంతో 19వ గేట్ కొట్టుకుపోయినట్లు అధికారులు నిర్ధారించారు. దీంతో రాత్రి నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది. 60 టీఎంసీల నీరు వృథాగా పోతుంది. కొట్టుకుపోయిన గేటు నుంచి 75 వేల క్యూసెక్కులు వృథాగా పోతోంది. కొట్టుకుపోయిన గేటుపై భారం పడకుండా మరో 7 గేట్ల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కొట్టుకుపోయిన గేటు సహా 8 గేట్ల నుంచి లక్ష క్యూసెక్కుల మేర నీరు వృథాగా పోతోంది.

కర్ణాటక శివమొగ్గలో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యామ్‌కు వరద నీరు పోటెత్తింది. తుంగభద్ర నుంచి సుంకేశుల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. వరద ఎక్కువగా ఉండడంతో మరమ్మతులకు ఆటంకం కలుగుతోంది. తుంగభద్రలో వరద తగ్గాక అధికారులు మరమ్మతులు చేపట్టనున్నారు. రోజుకు 9 టీఎంసీల చొప్పున 60 టీఎంసీలు అధికారులు ఖాళీ చేయనున్నారు. ప్రాజెక్టులో 60 టీఎంసీలు ఖాళీ చేశాక కొత్త గేటు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# మాదిగలకు న్యాయం జరగాలంటే తెలంగాణ లో జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ జరగాలి

## -మాజీ ఎమ్మెల్యే, ఎ ఐ సి సి కార్యదర్శి సంపత్



**అక్షర విజేత జోగులాంబ గద్వాల్ ప్రతినిధి :** మాదిగలకు పన్నెండు శాతం కల్పించి దిశగా తెలంగాణ మాదిగల పక్షమున నిలిచి ప్రభుత్వంతో మాట్లాడి అమలుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, ఎ ఐ సి సి కార్యదర్శి సంపత్ కుమార్ అన్నారు.ఆదివారం బంజారాహిల్స్ జన్జీవన్ రామ్ భవన్ వేదిక సతీష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల సదస్సునిర్వహించారు.

ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటం తరువాత మాదిగలకు న్యాయం చేసుకునే అవకాశం దక్కింది కనుక ఇప్పటి కోసం కాకుండా భవిష్యత్ తరాలకు కూడా న్యాయం చేకూరేలా చట్టం తీసుకు రావాలని ఆలోచన చేస్తాం అన్నారు.నరేంద్ర మోడీ బిజెపికి నిజంగా మాదిగల పైన ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాల్లో సుప్రీం కోర్టు తీర్పు కి అనుగుణంగా రిజర్వేషన్ అమలు చేయాలి అన్నారు



.జాతి బాగు కోసం ఎంతధాక అయిన పోరాడటానికి సిద్దం అని 13 వ తేదిన మల్లిఖార్జున్ ఖర్గేతో వర్గీకరణ అంశం మీద చర్చ జరుపనున్నట్లు తెలిపారు. మాదిగల వారి ఐక్యతను చాటాలని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాదిగల గొంతు గోస వినిపించి మాదిగ జాతికి న్యాయం చేకూర్చే దిశగా మేధావులు , లాయర్లు,నాయకులు ఆలోచన చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చంద్ర శేఖర్, ఎస్ సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి , చారుకొండ వెంకటేష్ గ, మాదిగ సంఘాల నాయకులు ,మేధావులు ,కుల నాయకులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# 13 నుంచి ఛాయాచిత్ర ప్రదర్శన

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 13 నుంచి 14వ తేదీ వరకు తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల పై ఛాయాచిత్ర ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ లో విదేశీ పాలన నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు, కృషిని ప్రస్తుత తరానికి తెలియజేయడమే ఈ ఫోటో ఎగ్జిబిషన్ లక్ష్యం అన్నారు. ఈ ఫోటో ప్రదర్శనలో రాంజీగోండు, కుమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు తదితరుల పాత్రను ప్రస్తుత తరానికి క్లుప్తంగా వివరిస్తుంది అన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీ

## -జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు

## -భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షులు సంతోష్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో



**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ సూపర్ బజార్ లోని బిజెపి కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై జాతీయ జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీ తీయడం జరిగింది ముందుగా సూపర్ బజార్ ఠాగూర్ స్టేడియం విద్యానగర్ రాజీవ్ చౌక్ బిజోన్ సెంటర్ నవ భారతి కాలనీ అంగడి బజార్ రామాలయం ఏ జూన్ మీదుగా సూపర్ బజార్లో బైకు ర్యాలీ ముగిసింది

ఈ యాత్రలో పట్టణ పుర ప్రముఖులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఈ యాత్ర స్వాతంత్ర సమరయోధుల యొక్క స్మారక చిహ్నాలు పేర్లు తలుచుకుంటూ బైక్ ర్యాలీ తీయడం జరిగింది

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేముల అశోక్. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరుముళ్ల పోశం. హర్గర్ తిరంగా పట్టణ కన్వీనర్ కట్ట ఈశ్వర చారి. కో కన్వీనర్ మాసు సత్యనారాయణ. 11వ వార్డు కౌన్సిలర్ గడ్డం సంపత్. సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్ . ఠాగూర్ ధన్ సింగ్. కుమ్మరి మల్లయ్య. దండు రాజేందర్. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జి రెడ్డి కళాధర్ రెడ్డి. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్. వైద్య శ్రీనివాస్ .బిజెపి కార్యదర్శులు జీడి ప్రభాకర్. పాకాల ప్రభాకర్. బిజెపి నాయకులు మోత్కూరు దేవేందర్. ఆడపు చంద్రమోహన్. వరముని లక్ష్మణ్. ఉర్సు నరసయ్య. శెట్టి రమేష్. దయ్యాల నర్సింగం. కొండ రాజబాబు. హనుమండ్ల సత్యనారాయణ. నేదురి ఐలయ్య. బద్రి శ్రీనివాస్. మాసు మహేందర్. నందిసురేష్. బండారి మహేందర్. దుర్గం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com